ChimataMusic.com
Patha Patala Parnasala

# ఓ మైనా.. నీ గానం నే విన్నా

చిత్రం: అంతం (1992)

పాడినవారు: చిత్ర

సంగీతం: ఆర్.డి. బర్మన్

గీత రచయిత:

---

పల్లవి:

ఓ మైనా.. నీ గానం నే విన్నా.. ఆ ఆఆ

ఎటు ఉన్నా.. ఏటవాలు పాట వెంట రానా

కమ్మని గీతాలే పంపి రమ్మని పిలిచావే.. మరి రావే ఇకనైనా

కొమ్మలనడిగానే ప్రతి రెమ్మని వెతికానే.. కనిపించవు కాస్తైనా

నీ కోసం వచ్చానే.. సావాసం తెచ్చానే

ఏదీ.. రా మరి ఏ మూలున్నా

ChimataMusic.com
Patha Patala Parnasala

కమ్మని గీతాలే పంపి రమ్మని పిలిచావే.. మరి రావే ఇకనైనా

కొమ్మలనడిగానే ప్రతి రెమ్మని వెతికానే.. కనిపించవు కాస్తైనా

నీ కోసం వచ్చానే.. సావాసం తెచ్చానే

ఏదీ.. రా మరి ఏ మూలున్నా

కమ్మని గీతాలే పంపి రమ్మని పిలిచావే.. మరి రావే ఇకనైనా

లాలల లల్లల్లా.. లల లాలల లల్లల్లా.. లల లాలా లలా లాలా

చరణం 1:

ఎవరైనా.. చూశారా ఎప్పుడైనా..ఆ ఆఆ

ఉదయానా ఆఆ ఆఆ.. కురిసే వెన్నెల వానా.. హో

కరి మబ్బులాంటి నడిరేయి కరిగి.. కురిసింది కిరణాలుగా
ఒక్కొక తార చినుకల్లే జారి.. వెలిసింది తొలికాంతిగా
కరి మబ్బులాంటి నడిరేయి కరిగి.. కురిసింది కిరణాలుగా
ఒక్కొక తార చినుకల్లే జారి.. వెలిసింది తొలికాంతిగా
నీలాకాశంలో వెండి సముద్రంలా పొంగే

కమ్మని గీతాలే పంపి రమ్మని పిలిచావే.. మరి రావే ఇకనైనా
కొమ్మలనడిగానే ప్రతి రెమ్మని వెతికానే.. కనిపించవు కాస్తైనా

చరణం 2:

నన్నేనా ఆ ఆ.. కోరుకుంది ఈ వరాల కోన..హో
ఏలుకోనా ఆ ఆఆ.. కళ్ళ ముందు విందు ఈ క్షణానా..హో ఓఓ

సీతకోక చిలుకా.. తీసుకుపో నీ వెనుకా.. వనమంతా చూపించగా
ఆ మొక్కా.. ఈ మొలకా అన్ని తెలుసు కనుకా వివరించు ఎంచక్కగా
సీతకోక చిలుకా.. తీసుకుపో నీ వెనుకా.. వనమంతా చూపించగా
ఆ మొక్కా.. ఈ మొలకా అన్ని తెలుసు కనుకా వివరించు ఎంచక్కగా
కీకారణ్యంలో నీ రెక్కే దిక్కై రానా

కమ్మని గీతాలే పంపి రమ్మని పిలిచావే.. మరి రావే ఇకనైనా
కొమ్మలనడిగానే ప్రతి రెమ్మని వెతికానే.. కనిపించవు కాస్తైనా
నీ కోసం వచ్చానే.. సావాసం తెచ్చానే
ఏది రా మరి ఏ మూలున్నా

ఆహాహా.. ఓహో..ఓహోహో.. లలలాలా..హుహూ హూ

ChimataMusic.com
Patha Patala Parnasala